విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

అన్నింటా మహిళల ముందంజ

మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-మచిలీపట్నం : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక మోదు మూడి శ్రీహరిరావు భవనంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత మహిళా సమాఖ్య జెండాను జిల్లా సహాయ కార్యదర్శి ఒడుకు రత్నకుమారి ఆవిష్కరించి, మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా విద్యలోనూ ఉద్యోగంలోనూ రాజకీయాల్లోనూ అన్నింటిలోనూ ముందంజ వేస్తున్నారని, అన్ని రంగాల్లో విజయం సాధిస్తున్నారని రత్నకుమారి అన్నారు. కార్లు నడపడం బస్సులు నడపటం లారీలు నడపటం చివరికి అంతరిక్షంలోకి కూడా మహిళలు ప్రవేశించారని అన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినా ఇప్పటికీ మహిళలపై అత్యాచారాలు చిన్నపిల్లలపై మానభంగాలు, అలాగే వరకట్నపు వేధింపులు, గృహనిర్బంధాలు జరుగుతూనే ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. స్త్రీ అర్ధరాత్రి నడిరోడ్డుపై నడవగలిగిన రోజునే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అవుతుందని రత్నకుమారి విన్నవించారు. ఈ కార్యక్రమంలో భారతి, ఒడుగు దుర్గ, సీపీఐ జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి టి తాతయ్య, సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాదు, నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ కోశాధికారి యర్రంశెట్టి ఈశ్వరరావులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : మహిళల ఆర్థికంగా బలోపేతం కావాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్నకుమారి పిలుపునిచ్చారు. ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని వక్కలగడ్డ కమలా నెహ్రూ మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రత్నకుమారి మాట్లాడుతూ మహిళల ఆర్థికంగా బలపడినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, ఆదిశగా మహిళలు రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వల్లూరి ఉమా, చల్లపల్లి కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ నాగరాజ కుమారి, డాక్టర్ మానసా దేవి, హనుమానుల రాణి కుమారి, పిఎసిఎస్ అధ్యక్షులు హనుమానల సురేంద్రనాథ్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవుని కళ్యాణంలో జడ్పీ చైర్మన్ హారిక

విశాలాంధ్ర-పమిడిముక్కల: తాడంకిలోని భూసమేత చెన్నకేశవ స్వామి వార్షిక కళ్యాణోత్సవంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం జడ్పీటిసి యేనుగు వెంకట రమణ కుమారి దంపతులు ఆధ్వర్యంలో శ్రీస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక రాము లతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హారిక మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శ్రీస్వామి వారిని కోరానని తెలిపారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు యేనుగ మస్తానావు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి వాసవి క్లబ్ వనిత అధ్యక్షురాలుగా 'వలివేటి'

విశాలాంధ్ర-కూచిపూడి : స్థానిక పెదపూడి సెంటర్లోని రోడ్డులోని వర్తక సంఘ కళ్యాణ మండపంలో బుధవారం వాసవి క్లబ్ వనిత వ్యవస్థాపక పాలకవర్గం-2023 పదవి బాధ్యతలను చేపట్టి ప్రమాణ స్వీకారం చేశారు. క్లబ్ అధ్యక్షురాలుగా వలివేటి లక్ష్మి, ప్రధాన కార్యదర్శినిగా కటకం వీర వెంకట అనురాధ, కోశాధికారిణిగా వెంట్రప్రగడ సీతామహా కుసుమకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వైద్య ఖర్చులకు ఎమ్మెల్యే వంశీ రూ.50 వేల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఉంగుటూరు మండలం పెద్ద అవుటపల్లి గ్రామానికి చెందిన పామర్తి శివనాగేశ్వరరావు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ విజయవాడలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడం వలన గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, యువజన నాయకుడు మాదు వేణు ఆధ్వర్యంలో స్నేహితులు, సన్నిహితులు మరియు గ్రామ యువకులు వివిధ మార్గాల ద్వారా విరాళాలు సేకరిస్తూ వైద్యానికి కావలసిన నిధులను సమీకరించే ప్రయత్నం చేశారు. ఆ క్రమంలో ఒక వాట్సప్ గ్రూప్ ద్వారా శివనాగేశ్వరరావు పరిస్థితి తెలుసుకున్న గన్నవరం ఎమ్మెల్యే డా.వల్లభనేని వంశీ వెంటనే స్పందించి తన వంతు సహాయంగా రూ.50,000 నగదును తన కార్యాలయ సిబ్బంది ద్వారా వైద్యసహాయంగా అందించారు. సదరు ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులతో వైద్యంపై ఆరా తీసి భవిష్యత్ వైద్యానికి అవసరమైన ఖర్చును భరిస్తానని, మెరుగైన వైద్యానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేవలం వాట్సప్ గ్రూప్ సందేశానికే స్పందించి తనదైన సేవాశైలిని చాటుకున్న ఎమ్మెల్యే వంశీ చర్యలను గ్రామస్థులు కొనియాడారు.

పారిశ్రామిక అభివృద్ధి పేరుతో సీఎం మరో కొత్త డ్రామా

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో నాలుగేళ్లలో సాధించని పగతిని ఒక్క ఏడాదిలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఏమి సాధిస్తారు అని జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపకులు జడ శ్రావణ్ కుమార్ ప్రశ్నించారు. బుధవారం గాంధీనగర్‌లోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ పార్టీ తరుపున దశ యాప్‌ను ఈనెల 11న జింఖాన గ్రౌండ్‌లో లాంచ్ చేయబోతున్నామన్నారు. దిశ యాప్ ద్వారా మహిళలలకు న్యాయం జరుగుతుందో లేదో తెలియదు కాని మత దశ యాప్ ద్వారా మాత్రం ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. పరిపాలన అంటే అప్పులు చేయడం కాదు...అభివృద్ధి చేయడం అన్నారు.ఏపీలో అప్పులు ఫుల్....అభివృద్ధి నిల్ అని ఎద్దేవ చేశారు.ఉద్యోగులకు సకాలంలో జీతం కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్ భ్రష్టు పట్టించారన్నారు.పారిశ్రామిక అభివృద్ధిపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా అన్నారు. ఇండస్ట్రియల్ పాలసీలో ఒక్క ఎస్సి,ఎస్టికైనా లోన్ ఇచ్చారా అన్నారు.

ముగిసిన నాట్యోత్సవాలు

విశాలాంధ్ర-కూచిపూడి : గంగా బాలా త్రిపుర సుందరి సమేత స్వామి వార్ల దేవాలయం వద్ద జరుగుతున్న నాట్యోత్సవాలు బుధవారంతో ముగిశాయి. పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం కుమార్తె బాలా త్రిపుర సుందరి(హైదరాబాద్) శిష్యులు విజిన, సౌమ్య, సంయుక్త,వైష్ణవిలు మాతే మలయ, తిల్లానా లను లయబద్ధంగా ప్రదర్శించారు. శ్రీ రుద్ర కళాక్షేత్రం (గుంటూరు) డైరెక్టర్ మాచిరాజు రాజేష్ శిష్య బృందం జాహ్నవి, జసస్విని, శ్యామ్, యామిని, నాగ పద్మనాయన, పావన, దీప్తి, మోక్ష, చరణ్, దుర్గా కుమారి లోహిత, ఝాన్సీ కిరణ్మయి, రాజేషులు గణేష్ గౌతం ప్రహ్లాద పట్టాభిషేకం, జయము జయము లలిత కళ వాణికి,, అంశాలను ప్రదర్శించారు. నెల్లూరుకు చెందిన త్రిపుర శ్రీకృష్ణునిపై కథక్ నృత్యం, అన్నమాచార్య కీర్తన చక్కని తల్లికి చాంద్ భళాఅంటూ కూచిపూడి నృత్యాంశాలను ప్రదర్శించి పలువురి అభినందనలు పొందారు. నిర్వాహకులైన కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత ,కళా రత్న,డాక్టర్ వేదాంతం రాధేశ్యాం అభినందించి నాట్యాచార్యులు, దేవస్థాన పాలకమండలి సభ్యుల ద్వారా అంగ వస్త్రాలు, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

మహిళల అభ్యున్నతికి పోరాటం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మహిళల అభ్యున్నతి కోసం తొలి నుంచి బిసి సంక్షేమ సంఘం పోరాడుతూనే ఉందని ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గ నరేష్ తెలిపారు. చట్టసభలలో మహిళా రిజర్వేషన్ల కోసం తాము ఢిల్లీ ముట్టడికి పిలుపునిచ్చామని ఆయన గుర్తు చేసారు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో తాము మహిళా హక్కుల కోసం కృషి చేస్తామని ఆయన వెల్లడించారు. మహిళా దినోత్సవం సందర్భంగా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడ కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి సంఘం నేతలు నివాళులు అర్పించారు. అక్కడ నుండి ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గ నరేష్, మాజీ మేయర్ మల్లికా బేగం, జనసేన నగర అధ్యక్షులు పోతిన మహేష్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ మెండే జ్యోతి తదితరులు పాల్గొన్నారు.అనంతరం మాజీ మేయర్ మల్లికా బేగం,,మెండే జ్యోతి లు మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా ఇంకా వెనుకబడే వున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.

రాజకీయాల్లో మహిళలకు పెద్దపీట

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళ ప్రజా ప్రతినిధులను మహిళా జడ్పీ ఉద్యోగులను జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే జగనన్న ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో మహిళలకు పెద్దపీట వేస్తున్నారని, మహిళా సాధికారత సాధించుటకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు చట్టసభల్లో స్థానిక సంస్థల్లో 50 శాతం పైగా పదవుల్లో మహిళలకే అవకాశం కల్పిస్తున్నారన్నారు. ఈ విధంగా కృష్ణా జిల్లాలో జిల్లా, మండల స్థాయిల్లో, స్థానిక సంస్థల్లో 879 మంది మహిళలు వివిధ పదవులు అలంకరించారని అన్నారు గ్రామ వార్డు వాలంటీర్లలో 53% మహిళలే అన్నారు . మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ మోక వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ మహిళ స్వేచ్ఛ కోసం మహిళా విద్య కోసం వీరవనితలు వీరమాతలు చేసిన పోరాటాలు స్మరించుకోవాలని అన్నారు. వైసిపి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కైలే జ్ఞానమణి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా లక్షాధికారులను చేయాలని ముఖ్యమంత్రి జగనన్న అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు.డిప్యూటీ మేయర్ తంటిపూడి కవిత మాట్లాడుతూ మహిళలు తమ కుటుంబానికి ఆదర్శంగా ఉంటూ పిల్లలను విద్యావంతులుగా చేయాలని కుటుంబ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా కార్పొరేటర్లు, జడ్పిటీసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీ మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-చల్లపల్లి: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని చల్లపల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పీఏసీఎస్ ఆధ్వర్యంలో సొసైటీ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆప్కాబ్ మేనేజర్ వై.నాగరాజకుమారి, ఏబీఎం ఎస్.శిరీష, సిబ్బంది బి.నరీష, ఎ. దేవికారాణి, సిహెచ్.వి. నాంచారమ్మ, సొసైటీ సిబ్బంది చిన్ని, స్వాతిలను చల్లపల్లి సొసైటీ చైర్పర్సన్ పాగోలు నాగసీతా రామారావు (ఫణి), కార్యదర్శి తోట కృష్ణారావులు దుశ్శాలువాలతో సత్కరించారు. పర్సన్ వేముల ఏడుకొండలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. చల్లపల్లి వెలుగు కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో కేడీసీసీ మేనేజర్ వై.నాగరాజకుమారి, ఇండియన్ బ్యాంకు ఏబీఎం పావని ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఏపీఎం బాపనయ్య, మహిళా సమాఖ్య ప్రతినిధులు, గ్రామైఖ్య సంఘం ప్రతినిధులు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు. చల్లపల్లి ఆప్కాబ్ బ్యాంకులో మేనేజర్ ఎం.అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో వక్కలగడ్డ సర్పంచ్ వల్లూరు ఉమా పాల్గొన్నారు.

చింతలమడ దళితులకు సాయం అందించాలి.

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు చింతలమడ దళితులకు ప్రభుత్వం సాయం అందించాలని కోరుతూ కృష్ణా.. గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ముఖ్యమంత్రికి ఆయన బుధవారం రెండు వేర్వేరు లేఖలు రాశారు. గత ఏడాది మే 26వ తేదీన కాసానగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చింతలమడ దళితులు ఐదుగురు మృతిచెందగా, 17 మంది తీవ్రంగా గాయపడ్డారనీ, మృతుల కుటుంబాలకు నేటికీ వైఎస్సార్ భీమా అందలేదని తెలియచేశారు. తక్షణమే భీమా పరిహారం మంజూరుకు కృషిచేయాలని లేఖలో కోరారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన, గాయపడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కోరుతూ జిల్లా కలెక్టర్ లేఖ పంపారనీ, ముఖ్యమంత్రి స్పందించి బాధిత కుటుంబాలకు సహాయనిధి నుంచీ సహాయం మంజూరు చేయాల్సిందిగా లక్ష్మణరావు మరో లేఖలో ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే లేఖలు రాసిన విషయాన్ని చల్లపల్లి మండల సీపీఎం కార్యదర్శి యద్దనపూడి మధు స్థానిక విలేకరులకు తెలిపారు.

నవరత్నాలతో మహిళల జీవితాల్లో వెలుగులు

విశాలాంధ్ర-చల్లపల్లి : సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న నవ రత్నాల అమలుతో మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మోపిదేవి మండలం పెదకళ్లేపల్లి - 1 గ్రామ సచివాలయ పరిధిలో రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పెదకళ్లేపల్లి గ్రామ పార్టీ కన్వీనర్ గండు దుర్గారావు ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు నెర్సు అంకమ్మ, అరజా చలపతిరావు, పోరిటిగడ్డ సుదీర్‌ల పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో పి.ఎ.సి.ఎస్ చైర్‌పర్సన్ అరజా లక్ష్మీ తులసి, సీనియర్ నేత తోట కృష్ణాంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ గండు సాంబశివరావు, కొండేటి రమేష్, తైలం బ్రహ్మరాజు, అరజా నరేంద్రకుమార్, చెన్నకేశవులు నాని, తదితరులు పాల్గొన్నారు.

వైద్య నేత్ర శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఉచిత నేత్ర వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. పోస్టల్ రిక్రియేషన్ క్లబ్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన వైద్య శిబిరాన్ని హెడ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా పోస్టల్ సుపరిడెంట్ యు యలమందయ్య ప్రారంభించగా హెడ్ పోస్ట్ మాస్టర్ సింహాద్రి రామలింగేశ్వరావు స్వాగతం పలికారు. నేత్ర వైద్య నిపుణులు శివరామకృష్ణ మోపిదేవి, అవనిగడ్డ , నాగాయలంక, కోడూరు మండలాల నుండి వచ్చిన వంద మంది పోస్టల్ సిబ్బందికి వైద్య పరిక్షలు నిర్వంచి, సూచనలు, సలహాలు అందచేశారు. రెడ్ క్రాస్ చైర్మన్ వంగర శేషగిరిరావు, సి.పి.ఆర్‌పై అవగాహన కల్గించారు. అసిస్టెంట్ పోస్టల్ సుపరిడెంట్ నాగమల్లేశ్వరరావు, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, డిప్యూటీ పోస్ట్ మాస్టర్ మంగమ్మ, కె.ఎస్.వి ప్రసాద్ పోస్టల్ రిక్రియేషన్ క్లబ్ కార్యదర్శి పి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా కరాటే విజేతలుగా

విశాలాంధ్ర-గుడివాడ : ఇటీవల కృష్ణ జిల్లా వేమవరంలో జరిగిన అల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో స్టేడియం 13 మంది క్రీడాకారులు పాల్గొని 9 మంది వివిధ కేటగిరీలలో 10 మెడల్స్ సాధించడం అభినందనీయమాని ఎన్‌టిఆర్ కమిటి ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, సంయుక్తా కార్యదర్శి పర్వతనేని ఆనంద్‌లు అన్నారు. బుధవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో క్రీడాకారులు కె.సేహ్నా, పిజశ్విక, ఎల్.లక్ష్మీధనుశ్రీ, ఎం.మణిభాస్కర్, ఆర్.జె జోసఫ్‌కృష్ణ, వి.ప్రభాకర్, వి.రాధేష్‌సాయి, ఎ.మోహన్, సి.ఆశిష్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టర్స్ పోటీలకు ..

ఇటీవల ఎన్‌టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో జరిగిన జిల్లాస్థాయి పోటీలలో కె.జోత్న, జి.గోపిక, వి.స్ఫూర్తి, జి.సుభాషిణిలో బంగారుపతాకాలు సాధించి రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక అవడం అభినందనీమాని ఎన్‌టీఆర్ కమిటి ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, సంయుక్తా కార్యదర్శి పర్వతనేని ఆనంద్‌లు అన్నారు. ఈ కార్యక్రమంలో జిమ్‌కోచ్‌లు మారెళ్ళ వెంకటేశ్వరరావు, సిహెచ్ శ్రీనివాసరావు స్టేడియం మేనేజర్ సత్యనారయణ, తదితరులు పాల్గొన్నారు.

మహిళలతోనే సాంస్కృతిక వికాసం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : సంస్కృతి సంప్రదాయాల వికాసం మహిళలతోనే సాధ్యమని ఒ ఎస్ డి టు ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ చీఫ్ విప్ డాక్టర్ పి ప్రభాకర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శ్రీ కళాభారతి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం ప్రాంగణంలోని డాక్టర్ శింగంశెట్టి పెదబ్రహ్మం కాంస్య విగ్రహానికి ఆయన తనయుడు చంద్రశేఖర్ పూజాదికములు చేసి పలు రంగాలలో సేవలందిస్తున్న 8 మంది మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రభాకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి సమాజంలో స్త్రీ పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను సత్కరించుకోవడం ఎంతో సముచితమ న్నారు. కళాభారతి అధ్యక్షులు చంద్రశేఖర్ నేతృత్వంలో చింతకాయల చిట్టిబాబు పర్యవేక్షణ చేయగా శిష్టా హైమావతి,దొడ్డ సుధారాణి,కె శ్రీదుర్గా నాగమణి,వి సూర్యకామేశ్వరి,విజయశ్రీ గుప్తా, షబన,వీరంకి భారతీదేవి, ఏడిద లక్ష్మి మాణిక్యాంబ లను ముఖ్య అతిధి సత్కరించారు. కార్యక్రమంలో కళా సంస్థల ప్రముఖులు మహిళామతల్లులను అభినందిస్తూ ప్రసంగించారు.

మధురానగర్ రైల్వే అండర్ బ్రిడ్జిని పరిశీలించిన కమిషనర్ దినకర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ నగర పర్యటనలో భాగంగా మధురనగర్ రైల్వే అండర్ బ్రిడ్జి పనుల స్థితిగతులను పరిశీలించారు. బీఆర్‌టీఎస్ రోడ్డు నుండి మధుర నగర్ రైల్వే గేటు వైపు నిర్మాణంలో ఉన్న ఆర్‌యుబీకి ఇరువైపులా ఏర్పటు చేసిన బీటీ సర్ఫేస్ సర్వీస్ రోడ్‌ను కూడా పరిశీలించారు. రైల్వే గేటు నుండి వచ్చే వాహనాలు మరింత సులువుగా ప్రయాణిండానికి వీలుగా రైల్వే గేటు వద్ద గల రైల్వే కేబిన్‌లను ప్రక్కకు జరపడానికి రైల్వే అధికారులను సంప్రదించాలని అధికారులను ఆదేశించారు. రైల్వే గేటు మధుర నగర్ స్టేషన్ మలుపులో ఆటోలు నిలపడం వల్ల ట్రాఫిక్ అంతరాయం గమనించి అక్కడ ఆటోలు నిలపకుండా చర్యలు తీసుకోవడానికి పోలీసు అధికారులను సంప్రదించాలని అధికారులను ఆదేశించారు. మధుర నగర్ రైల్వే స్టేషన్ నుండి బీఆర్‌టీఎస్ రోడ్డుకు వెళ్లే మార్గంలో తూర్పు సర్వీసు రోడ్డును వీఎంసీ ఆర్‌యుబీలో భాగంగా నిర్మించిన వయాడక్ట్‌కు అనుసంధానం చేసేందుకు వీలుగా అక్కడ అసంపూర్తిగా ఉన్న ఆర్‌సీసీ రిటైనింగ్ వాల్, క్రాష్ బారియర్ నిర్మాణాలు త్వరితగతిని పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సాంబమూర్తి రోడ్డులో నిర్మాణంలో ఉన్న రజక కమ్యూనిటి హాలు నాణ్యతను పరిశీలించి త్వరితగతిన పనులను పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఈ పర్యటనలో ఈఈ వీ.శ్రీనివాస్, ఏఈ వెంకటేష్, సచివాలయ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు కామినేని హాస్పిటల్స్ ఘన సత్కారం

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట): నగరంలోని కామినేని హాస్పిటల్లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హాస్పిటల్ లో పని చేసే ప్రతీ ఒక్క మహిళా ఉద్యోగలను యాజమాన్యం సన్మానించింది. సమాజంలో మహిళల పాత్ర గురించి తెలిపేలా స్టేజ్ ప్రదర్శనలు వైభవంగా నిర్వహించారు. అంతేగాకుండా వ్యక్తి, వృత్తిగత జీవితాలను ఎలా సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ముందుకు పోతున్నారు అనే దానిపై చర్చలు జరిగాయి. అనంతరం ఈ వేడుకల్లో పాల్గొన్న అందరికీ యాజమాన్యం అవార్డులు ప్రదానం చేసింది.

విజయవాడ రైల్వే డివిజన్‌కు మహిళా ఉద్యోగులే గర్వకారణం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ రైల్వే డివిజన్‌కు మహిళా ఉద్యోగులే అసలైన గర్వకారణమని చిత్తశుద్ధి, అంకితభావంతో అన్ని రంగాల్లో రాణిస్తున్నారని సౌత్ సెంట్రల్ రైల్వే ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ జయ మోహన్ కొనియాడారు. బుధవారం రైల్వే ఆడిటోరియంలో విజయవాడ డివిజన్ అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ జయమోహన్,రైల్వే మేనేజర్ శివేంద్ర మోహన్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళా శ్రామిక దళానికి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ చిత్తశుద్ధితో, అంకితభావంతో అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. అన్ని రంగాలలో మరియు సాధ్యమైన అన్ని మార్గాలలో మహిళా సాధికారత కోసం భారతీయ రైల్వే ఎల్లప్పుడూ ముందు రన్నర్ అని కూడా ఆమె అన్నారు. డివిజన్‌లో దాదాపు 1750 మంది మహిళా ఉద్యోగులు లోకో పైలట్లు, టీటీఈలు, టెక్నీషియన్లు, క్లర్కులు, గార్డులు, ఇంజనీర్లు, పాయింట్లు మహిళలు, స్టేషన్ మేనేజర్లు, హెల్పర్లు వంటి వివిధ హెూదాల్లో పనిచేస్తున్నారన్నారు. డిఆర్‌ఎం శివేంద్ర మోహన్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు మా వర్క్‌ఫోర్స్‌లో అంతర్భాగమని, వారి విధులను పురుషులతో సమానంగా నిర్వహిస్తారని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అత్యుత్తమ సేవలందించిన వివిధ శాఖలకు చెందిన 20 మంది మహిళా ఉద్యోగులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్‌ఎం డి.శ్రీనివాసరావు (మౌలిక సదుపాయాలు),సీనియర్ సెక్యూరిటీ కమీషనర్ వల్లేశ్వర తోకల సీనియర్ డిపిఓ ఎం. బాల మురళీధర్ ,డివిజనల్ రైల్వే హాస్పిటల్ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సౌరిబాల, సీనియర్ డిఎస్ హెచ్ ఆర్.సి.సాహూ,డిపిఓ షాహబాజ్ హనూర్,పబ్లిక్ రిలేషన్స్ అధికారి నుస్రత్ ఎం మండ్రూప్‌కర్,ఏపిఓలు సాయిలా సుధాకర్,పి.మాణిక్య రావు,ఇతర అధికారులు,కార్మిక సంఘాల ప్రతినిధులు, ఇన్‌స్పెక్టర్లు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

రానున్నది పవనయుగమే : నాదెండ్ల

విశాలాంధ్ర-మచిలీపట్నం : రాష్ట్ర రాజకీయాలలో రానున్నది పవన్ యుగమేనని జనసేన పార్టీ పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. బుధవారం స్థానిక జి కన్వెన్షన్ హాల్లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14న మచిలీపట్నంలో నిర్వహించనున్న జనసేన 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభకు జనసేనని పవన్ కళ్యాణ్ పవన్ చేయనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్రెడ్డి రామకృష్ణ, బండి రామకృష్ణ, రాయపూడి వేణుగోపాల్, అక్కల గాంధీ, బూరగడ్డ శ్రీకాంత్, మచిలీపట్నం నగర అధ్యక్షులు గడ్డం రాజు, రామ్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

నేటికి మహిళలపై వివక్ష

విశాలాంధ్ర-గన్నవరం : స్వాతంత్రం వచ్చి 75సంవత్సరాలు అయిన మహిళలు వివక్షతకు గురవుతున్నారని రిటర్డ్ ఉపాధ్యా యులు పెద్దు వెంకటరత్నం విమర్శించారు. బుధవారం గన్నవరం రాయ్ నగర్ కో అపరేటివ్ బాంక్ లో జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ఆరుగురు మహిళ లకు సన్మానం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొని పెద్దు వెంకటరత్నం మాట్లాడుతూ మహిళ సాధికారిత సాధించినపుడు దేశం సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.నేటికి మహిళలు పై అవమానాలు వేధింపు కొనసాగుతున్నాయని ప్రతి మహిళ ప్రతిఘటించాలని అన్నారు. మహిళను గౌరం ఇచ్చి నపుడే దేశం గౌరవించ బడుతుందని అన్నారు.ఈ కాయక్రమంలోబ్యాంక్ మేనేజరు జి జగదీష్, అసిస్టెంట్ మేనేజర్ డి సాహిత్య,యం తేజశ్రీ డి దినేష్ నాయుడు, పెద్దు అనిత, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-గంపలగూడెం : పెనుగొలను గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు క్కొలిగడ్డ రక్షణ నిధి జల జీవన మిషన్ ఆధ్వర్యంలో రూ"లు46.33 లతో ఇంటింటికి కొళాయిలు ఏర్పాటుపై పైపులైను పనులకు ప్రారంభోత్సవం చేశారు. మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల పాలిట పెన్నిధి అని ఎమ్మెల్యే అన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

కృష్ణాజిల్లా పెనమలూరు మండలం, పోరంకి, మురళీనగర్, కెడిఆర్ వీధి, డోర్ నెం.9-99, పిన్‌కోడ్ -521137, నివాసి నల్లగట్ల సాయికిరణ్, తండ్రి నల్లగట్ల శివరామ ప్రసాద్ అను నేను నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు నెం : ఎమ్1798410, ఫైల్ నెం : హెచ్‌వై 2067884505314, ను వీటితో పాటు పాన్‌కార్డు, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు మరియు ఓటర్ కార్డు డూప్లికేట్ కాపీలు డి.25-02-2023 న పోరంకి బస్‌స్టాప్‌లో (ఎపిఎస్ఆర్‌టీసీ) నుండి మిల్క్ ప్రాజెక్ట్ బస్‌స్టాప్ దగ్గర సిటి బస్‌స్టాప్ దగ్గర దిగాను. ఈ ట్రావెలింగ్‌లో చేతి సంచితో సహా పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో లేదా ఈ క్రింది ఫోన్ నెంబర్‌కి తెలియపరచగలరు.

✆ 9966079790

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

పురుషులతో సమానంగా హక్కులు సాధించుకున్నప్పుడే
మహిళలకు సంపూర్ణ సాధికారిత

-మహిళా సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా నాయకురాలు సీహెచ్ దుర్గాకోటేశ్వరరావు
-'హక్కుల ప్రతిజ్ఞా దినం' మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-మైలవరం: దేశ జనాభాలో ఎనభై శాతం పైగా ఉన్న మహిళలకు పురుషులతో పాటు అన్ని రంగాలలో సమానహక్కులు కల్పించి వాటిని పాలకులు చిత్తశుద్ధితో అమలు పర్చినప్పుడే స్త్రీ జాతికి సంపూర్ణ సాధికారిత లభించినట్లు అవుతుందని మహిళా సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా నాయకురాలు సీహెచ్.దుర్గాకొటేశ్వరరావు స్పష్టీకరించారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మైలవరం నియోజకవర్గ పరిధిలోని మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆయాప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా హాజరైన ఆమె మహిళా దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ అనాదిగా మహిళలను వంట ఇంటికే పరిమితం చేసి బానిసలుగా పరిగణిస్తున్న వివక్షతల నుండి విముక్తి కావడం కోసం కమ్యూనిస్టుల సంపూర్ణ మద్దతు, రాజ్యాంగ స్ఫూర్తితో దీర్ఘకాలముగా మహిళలు వీరోచితంగా నిర్వహించిన పోరాటాల ఫలితంగా కొన్ని పరిమితమైన హక్కులను సాధించుకోవటం జరిగిందన్నారు. వాటిని అమలు పర్చడంలో పాలకులు చిత్తశుద్ధి కనపర్చబడనందున నేటికీ మహిళల పట్ల వివక్షత, అత్యాచారాలు , హత్యలు, పరువు హత్యాలతో పాటు , ముక్కుపచ్చలారని పసికందులను సైతం విడవకుండా అత్యాచారాలు, హత్యలు , చేస్తున్న కామరాక్షిసుల ఘోరకృత్యాలు , రోజూ వింటున్నామని ఆవేదన వెలిబుచ్చారు. పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో అవకాశం కలిగే విధంగా ముఖ్యంగా విద్య, ఉద్యోగ, రాజకీయ, సామాజిక, ఆర్థిక, న్యాయపరంగా పటిష్టవంతమైన హక్కులను సాధించుకొనేందులకు మహిళలు చైతన్యవంతపూరితమైన ఉద్యమాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిధిలోని మైలవరం, రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం, జి.కొండూరు మండలాలలోని వివిధ గ్రామాల పరిధి లోని మహిళలు మహిళా దినోత్సవాన్ని "హక్కుల ప్రతిజ్ఞా దినం"గా జరుపుకున్నారు. తదనంతరం మైలవరంలో మహిళా సమైక్యపతాకాన్ని సీహెచ్. దుర్గాకొటేశ్వరరావు ఎగురవేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మండల నాయకురాండ్రు కారుమూరి రత్నకుమారి, బసవనికుమారి , సిరివరపు శీలం ఆదోజత్మ, అన్నవరపు కుమారి ,ఇబ్బా కుమారి, సెవూరిమణి, కె.వజ్రమ్మ, ఎం. రాణి ,ఎం.లక్ష్మీ తదితరులు పాల్గొని నాయకత్వం వహించారు. పోరాటనగర్ లో మహిళా సామాఖ్య పతాకాన్ని భూక్య శాంతి ఎగురవేశారు. అజ్మి చిన్నమ్మ, ఆగోతు చిన్నమ్మ ,బి బుజ్జి,ఏ హుస్సారియా,కాళీ, యల్ పంగిడయ్య, తదితరులు నాయకత్వం వహించారు.

మహిళా చైతన్యంతోనే సమాజ ప్రగతి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : సమాజ నిర్మాణంలో మహిళలదే కీలక పాత్రని మహిళా చైతన్యంతోనే సామాజ ప్రగతి సాధ్యపడుతుందని కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బర్త్‌రైట్ బై రెయిన్‌బో చిల్డ్రన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బీఆర్‌టీఎస్ రోడ్డులో నిర్వహించిన 2కె రన్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో మహిళలు ముందుకు వెళితే సాధించలేనిదేదీ లేదని, మహిళలు అభివృద్ధి రంగం వైపు పయనించేలా వారిలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్పెషల్ ప్రొటక్షన్ ఫోర్స్ కమాండెంట్ డాక్టర్ కేఎస్.రావు, బర్త్‌రైట్ బై రెయిన్‌బో ప్రతినిధులు డాక్టర్ ఎం.ఉమ, డాక్టర్ జే.మను, డాక్టర్ ఏ.పల్లవి, డాక్టర్ బీ.స్పందన, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

కన్నులపండువగా తిరుపతమ్మ రథోత్సవం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మ వారి చిన్న తిరునాళ్ళ మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు బుధవారం గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలోని గోపయ్య-తిరుపతమ్మ స్వాముల ఉత్సవ విగ్రహాలకు ఆలయ అర్చకులు మర్రేబోయిన వెంకటరమణ ఆధ్వర్యంలో కార్యనిర్వాహణ అధికారి జివిడి ఎన్ లీలాకుమార్, చైర్మన్ చెన్న కేశవరావులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఊరేగింపుగా విగ్రహాలను బయటకు తీసుకువచ్చి వివిధ రకాల పూలదండలతో అందంగా అలంకరించిన రథంపై ఉచ్చారు. అనంతరం అచ్చారం ప్రకారం స్థానిక రజకులు, శాలి వాహనులు, ప్రత్యేక క్రతువులు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. మహిళలు వార్లు పోస్తూ కొబ్బరి కాయలు కొడుతూ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఎట్టువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా నందిగామ డివిజన్ ఏసీపీ నాగేశ్వరెడ్డి ఆధ్వర్యంలో సీఐ నాగమురళి పర్యవేక్షణలో ఎస్ఐ హరిప్రసాద్ బందోబస్తు నిర్వహించారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : డీఎంహెచ్ఓ సుహాసిని

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వారం రోజుల క్రితం ఆసుపత్రిలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో లేరని, కొంతమంది రోగులు రోజు ఆసుపత్రికీ వచ్చి తిరిగిపోతున్నారని, రోగులను పట్టించు కోవడంలేదని ఆసుపత్రిలో డాక్టర్, సిబ్బంది రోగులకు అందుబాటులో లేరని విలేకరులకు తెలిపారు. తెల్లవారే పత్రిక లో వార్తలు రావడంతో బుధవారం జిల్లా డీఎంహెచ్ఓ సుహాసిని పెనుగంచిప్రోలులోని ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డాక్టర్ ఇందిరాను డీఎంహెచ్ఓ ఆదేశించారు. ఆసుపత్రిలో మందులు ఇచ్చే వ్యక్తిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా ఆసుపత్రిలో విధులకు హాజరు కాకపోతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

పెనుగంచిప్రోలు పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన సీపీ క్రాంతిరాణా

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు పోలీస్‌స్టేషన్‌ను బుధవారం విజయవాడ కమిషనర్ ఆఫ్ పోలీస్ క్రాంతి రాణా టాటా తనిఖీ చేశారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉండేలా చూడాలని, అదేవిదంగా తిరుపతమ్మ చిన్న తిరణాళ్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు కలగకుండా చూడాలని పెనుగంచిప్రోలు ఎస్ఐ హరిప్రసాద్‌కు సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డి.మేరీ ప్రశాంతి, అసిస్టెంట్ కమిషనర్. కె.నాగేశ్వర్‌రెడ్డి, సీఐ నాగమురళి, సిబ్బంది పాల్గొన్నారు.

ధరణిలో మహిళలదే ముఖ్యపాత్ర: ఎంపీపీ కోటేరు లక్ష్మి

విశాలాంధ్ర-వీరులపాడు: భారతీయ సంస్కృతిలో మహిళలకు ఎంతో గొప్ప స్థానం ఉంది, ఒక తల్లిగా, ఒక సోదరిగా, ఒక భార్యగా, ఒక స్నేహితురాలిగా మహిళలు పురుషుల జీవితంలో ఎంతో గొప్ప పాత్రను పోషిస్తున్నారని మండలం ఎంపీపీ కోటేరు లక్ష్మి అన్నారు.మొదటగా మండల కేంద్ర సాధన అభివృద్ధికై నిర్వహించిన అవగాహన ర్యాలీని మండలంలోని మహిళా సంఘాల మహిళలతో గ్రామపంచాయతీ కార్యాలయం నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఏదో ఒక రంగంలో ప్రతిభావంతులైన మహిళలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కోటేరు మల్లేశ్వరి,షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం,జమ్మవరం ఎంపీటీసీ యాదాల సుజాత, తదితరులు పాల్గొన్నారు.

సృష్టికి మూలమైన మహిళను కాపాడుకుందాం

మహిళా సమాఖ్య నేత మేకలకుమారి విజ్ఞప్తి

విశాలాంధ్ర-ఎ.కొండూరు : జగమంతా నీవే ఆకాశమే హద్దుగా నేడు ప్రపంచంలో మహిళలు అన్ని రంగాలలో దూసుకుపోతుంటే మనదేశంలో మహిళలపై రోజు రోజుకు దోపిడీలు, హత్యలు, అత్యాచారాలు, ప్రేమపేరుతో యాసిడ్ దాడులు జరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి మేకలకుమారి అన్నారు. మండలంలోని తూర్పు మాదవరంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తిరువూరు నియోజకవర్గ మహిళా సమాఖ్య సమితి ఆధ్వర్యంలో పెద్దఎత్తున వేడుకలు ఘనంగా జరిపారు. కుమారి మాట్లాడుతూ సృష్టికి మూలం అయిన మహిళా లేకుంటే మానవ మనుగడే లేదని అటువంటి మహిళలను మనమంతా పూజించి గౌరవించి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్ పాల్గొని మాట్లాడుతూ నేడు దేశంలో మహిళా శక్తిని గుర్తించి వారికి అన్నిరంగాలలో చేయూతను అందివ్వాలని కోరారు. వారికి పార్లమెంట్‌లో 33% రిజర్వేషన్ కల్పించాలని, ఎంపీలు బిల్లుపెడితే నేటికీ ఆ బిల్లు బిల్లుగానే ఉందని, దానిని పట్టించుకున్న నాదుడే లేదని, ఇప్పటికైనా దేశంలో ఉన్న అన్ని రాజకీయపక్షాలు మహిళల అవసరాన్ని గుర్తించి పార్లమెంట్‌లో రిజర్వేషన్ బిల్లు నిష్పక్షపాతంగా పాస్ అయ్యేందుకు చర్యలు తీసుకొని మహిళామణులకు ధైర్యం ఇచ్చి వారిని ముందుకు నడిపిననాడే వారికి ఈ సమాజంలో సముచిత స్థానం కల్పించిన వారామవుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా ప్రముఖ రైతు నాయకులు దాడి ఆదినారాయణ మహిళా సమాఖ్య జండాను ఆవిష్కరించారు. సీనియర్ మహిళా సమాఖ్య నాయకురాలు సగ్గుర్తి కుమారిని, తన జీవితకాలమంతా మహిళాభ్యున్నతికై పనిచేసిన వీరం బుచ్చిరామయ్య దంపతులను దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంతెన సౌదామని, సగ్గుర్తి బుజ్జి, ఎమ్ ధనలక్ష్మి, పి.యేసమ్మ, రాజేశ్వరి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి సుందరరావు, ఎస్‌కె కరీముల్లా, ఆకుతోట సత్యనారాయణ, ఆరెంపుల శ్యాంసన్, ఐనాల ముత్తయ్య, పి రామారావు, వీరం నాగరాజు, ఎ పుల్లమ్మ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

నెమలి బ్రహ్మోత్సవాలు నాలుగో రోజు రథోత్సవం

విశాలాంధ్ర-గంపలగూడెం : నెమలిలోని వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలోని బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వేణుగోపాల స్వామి వారికి రథోత్సవం చేశారు. స్వామి వారు దేవేర్లతో కూడి రథవాహన రూడులై తిరువీధులు వేంచేశారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరున గరి. వేణుగోపాలచార్యులు, ఉత్తమ వేద పండితులు పరాశరం. రంగనాథచార్యులు బ్రహ్మత్సవంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి దాసరి .శ్రీరామ వరప్రసాద్, దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కావూరి శశిరేఖ, ధర్మకర్తల మండల సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పొట్టేళ్ల పందాలు ప్రారంభమయ్యాయి. ట్రాక్టర్ రివర్స్ పందాలు సాయంత్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభం అయ్యాయి .ఈ కార్యక్రమంలో పోటీదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

ఏఎస్పీ శోభామంజరి
మత విద్వేషాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి: పెన్మెత్స దుర్గాభవాని

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): మహిళలు అన్ని రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి చెందినప్పుడే స్త్రీ, పురుష అనే వ్యత్యాసాలు రూపు మాపుతాయని అందుకోసం బాలికలు విద్యావంతులైనప్పుడే అది సాధ్యమవుతుందని అడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీసు(విజిలెన్స్) తెల్లా శోభామంజరి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు) విజయవాడ నగర శాఖ ఆధ్వర్యంలో 'లౌకిక వాదాన్ని కాపాడండి-మెజార్టీ బుజ్జగింపుల ధోరణి ఓడించండి' అనే అంశంపై విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు నగర అధ్యక్షురాలు ఓర్సు భారతి అధ్యక్షత వహించారు. ముందుగా కేక్ కటింగ్ చేసి ఒకరుకొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన శోభామంజరి మాట్లాడుతూ మహిళా లేనిదే సృష్టే లేదన్నారు. ప్రతి కుటుంబంలో తల్లి ప్రేమ కూతురు కొడుకు విషయములో ఒకరకంగా చూడాలి, కూతుర్ని కోడల్ని వేరు వేరుగా చూడరాదన్నారు. ఒక మహిళగా ఎటువంటి వత్యాసం లేకుండా అందరిని సమాన భావంతో చూడాలనే ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు.పిల్లలకు చిన్నతనం నుండి పెద్దలను, చుట్టుపక్కల వారిని గౌరవభావంతో ప్రేమ అభిమానంతో ఉండే విధంగా శిక్షణ ఇవ్వాలన్నారు. తల్లి ఈ బాధ్యత తీసుకుంటే సమ సమాజం ఏర్పడుతుందన్నారు.గతంలో ఉమ్మడి కుటుంబాల్లో పెద్దలు పిల్లలకు ధైర్యాన్ని బోధించే వారిని దాంతో వారు ఎటువంటి సమస్య అయినా ఎదుర్కొంటూ ముందుకు వెళ్ళావార న్నారు. ప్రస్తుతం అటువంటి పరిస్థితి లేకపోవటంతో పిల్లలు చెడు ప్రభావానికి గురవుతున్నారన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు స్వేచ్ఛ ఇవ్వాలని అయితే అది శృతి మించకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ఒక కుటుంబం ఆనందంగా ఉండాలంటే తల్లి ప్రధాన భూమిక పోషించాలి ఒక కుటుంబం బాగుంటే సమాజం బాగుంటుంది సమాజం బాగుంటే దేశం బాగుంటుందన్నారు. ప్రభుత్వం మహిళలకు ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టిందని, ముఖ్యంగా యువత కోసం ఉన్న పథకాలను సద్వినియోగించుకుని అభివృద్ధిలోకి రావాలని సూచించారు. మహిళలకు ఏదైన సమస్య వచ్చినప్పుడు 100కు ఫ్రీ కాల్ చేసి సమస్యను పరిష్కరించకోవచ్చని తెలిపారు. దిశా యాప్‌ను ప్రతి ఒక్కరూ మీ సెల్ ఫోన్లు డౌన్‌లోడ్ చేసుకుంటే సమస్య ఏదైనా వచ్చినప్పుడు పోలీసులు లొకేషన్ చూసి మీ దగ్గరికి వచ్చి అండగా నిలబడతారన్నారు. పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధిస్తున్న మహిళలు మరింత సాధికారత దిశగా తమ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మెత్స దుర్గాభవాని మాట్లాడుతూ నేడు దేశంలో కులాలు, మతాలు మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని అటువంటి వాటిపట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దేశంలో లౌకిక వాదం ఉండాలి తప్పా మతత్వతం ఉండకూడదన్నారు. ఆర్థికపరమైన అంశాలలో, కుటుంబ పోషణలో భాగస్వాములవుతున్న మహిళలు పురుషులతోపాటుగా సమాన స్థాయికి వ్యవస్థలో గుర్తింపబడినపుడే అంతర్జాతీయ మహిళాదినోత్సవానికి సార్థకత ఏర్పడుతుందన్నారు. సాధికారత, మెరుగైన జీవనం సాధనకోసం, అణిచివేత, వేధింపుల నుండి విముక్తి కోసం మరిన్ని పోరాటాలకు మహిళలు సిద్ధం కావాలన్నారు. అందరికి ఆరోగ్యం కల్పించే విధంగా ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడం,మద్యనిషేధం విధించే విధంగా ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. అనంతరం శోభామంజరిని ఘనంగా సత్కరించారు. ముందుగా ప్రజానాట్య మండలి విజయవాడ నగర అధ్యక్షులు ఎస్‌కే.నజీర్ అభ్యుదయ గీతాలు ఆలపించి అలరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ, వర్కింగ్ ఉమెన్స్ విజయలక్ష్మీ, బేబి,సంధ్యారాణి, సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు పాల్గొన్నారు.

భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ తీసుకురావాలి

-ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ : భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ తీసుకోవచ్చి యువతకు ఉద్యోగ భద్రత కల్పించాలని అఖిలభారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. మార్చి 23 దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన సర్దార్ భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన టీ షర్టులను బుధవారం హనుమాన్ పేటలోని దాసరి నాగభూషణరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ యువకుల జీవితాలతో ఆటలాడుతున్నాయని విమర్శించారు. యువతకు ఉద్యోగ ఉపాధి భద్రత కల్పించేందుకు భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ తీసుకురావాలని డిమాండ్ చేశారు. నాడు భారత దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలకు ఇచ్చిన అమరవీరులు సర్దార్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల పోరాట స్ఫూర్తితో విద్యార్థులు, యువకులు పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం సాయి కుమార్, ఉపాధ్యక్షులు బందెలా నాసర్జీ నాయకులు చందు, రంజిత్ ,జగదీష్, మొబీనా, సాయి, అయ్యప్ప, గణేష్, పాల్గొన్నారు.

విద్యార్థులపై దాడి దోపిడీ

- బలవంతంగా ఓ విద్యార్థిని ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని దుండగులు
- విద్యార్థిని రక్షించిన ఎస్ఐ.. పోలీసులు అదుపులో ఇద్దరు...మరో ఇద్దరు పరార్

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విద్యార్థులపై దాడి చేసి ఫోన్ లాక్కొని ఓ విద్యార్థిని బైక్‌పై ఎత్తుకెళ్లారు దుండగులు. ఈ ఘటన బుధవారం విజయవాడ గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కే.సుకుమార్ హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్నాడు. గుంటూరు జిల్లాలో ఇంజనీరింగ్ చదువుతున్న నీతిష్ అనే స్నేహితుడి దగ్గరకు వచ్చాడు. ఇద్దరు కలిసి రాత్రి బస్టాండ్ సమీపంలో టీఫిన్ చేసుకుని బందరురోడ్డులో ఉండగా, గుర్తుతెలియని నలుగురు వ్యక్తులు వారి వద్ద నుండి ఫోన్ లాక్కొని నీతిష్‌పై దాడి చేసి బైక్‌పై ఎత్తుకెళ్లారు. దీంతో అతని స్నేహితుడు స్థానికుల ఫోన్ సహాయంతో పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న గవర్నర్‌పేట ఎస్ఐ విశ్వనాథ్ నీతిష్‌ను రక్షించి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు పరారైయ్యారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సీనియర్ నాయకులు బందెల రామకోటయ్య మృతి

విశాలాంధ్ర-విజయవాడ : కమ్యూనిస్టు సీనియర్ పార్టీ నాయకులు కామ్రేడ్ బందెల రామకోటయ్య(84) బుధవారం 32వ డివిజన్‌లోని శాంతి నగర్‌లోని తన ఇంటి వద్ద మృతి చెందారు. గత కొంతకాలంగా ఆయన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఆయన సిమెంట్ ఫ్యాక్టరీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడుగా కార్మిక హక్కుల సాధనకై కామ్రేడ్ కంటెపూడి సుధాకర్ సహచర్యంలో ఏఐటీయూసీ నాయకత్వంలో పనిచేశారు. అనంతరం ఆ ప్రాంత పార్టీ విస్తరణకు ఎంతో కృషి చేశారు. పార్టీ నిర్వహించిన అన్ని పోరాటాలలో పాల్గొని తనవంతు బాధ్యత నిర్వర్తించారు. ఆ ప్రాంతంలో కార్పోరేటర్లులుగా పోటీ చేసిన కాకర్లపూడి సుబ్బరాజు, బుట్టిరాయప్ప గెలుపునకు తనవంతు కృషి చేయటంతో పాటు కార్పోరేటర్లు ఉన్న వారికి సహకారం అందించారు. పార్టీకి అంకితభావంతో పని చేసేవారే. ఆయన మరణవార్త తెలియగానే సీపీఐ ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్, నగరపార్టీ కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, కార్యదర్శి వర్గసభ్యులు బుట్టి రాయప్ప, తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు తూనం వీరయ్య, ఓర్సు భారతి, డి.సీతారావమ్మ, డివిజన్ కార్యదర్శులు డి.బి.కె.రావు, పగిడికత్తుల రాము, కాళ్ళ చిన్నప్ప, సి.హెచ్.శ్రీధర్, మహిళా నాయకులు కొరగంజి దుర్గాంబ, లంక నాగమణి, చింతాడ పార్వతి, దుర్గాసి రవణమ్మ ఆర్.అనసూయ, సీపీఎం రాష్ట్ర నాయకులు సీహెచ్. బాబురావు, సెంట్రల్ కార్యదర్శి భూపతి, రమణ, డాక్టర్ వామక్షరావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 14వ అదనపు జిల్లా జడ్జి మరియు అదనపు ఫ్యామిలీ కోర్టు, విజయవాడ

E.P.No.13/2019 in I.A.No.896/2016 in H.M.O.P.No.655/2016

Between :
1. Kotari Rajya Lakshmi
2. Kotari Jyothirmayi,
3. Kotari Sri Harsha Stalin Mallikharjuna Rao the 3rd DHR is minor, rep.by his mother and natural guardian, Kotari Rajya Lakshmi, W/o. Srinivasa Rao, R/o. Vijayawada **- Petitioners/ D.H.R's**

Vs

Kotari Srinivasa Rao, S/o. Sairam, Hindu, Age 48 yrs, R/o. Vijayawada-01 **- Respondent/J.D.R.**

To,
Kotari Srinivasa Rao, S/o. Sairam, R/o. D.No.10-11-15, Kanchanapallivari Street, One Town, Mallikharjuna peta, Vijayawada - 520001.

పై నంబరు ఇపిలో డి.హెచ్.ఆర్.కు జెడిఆర్ ఇవ్వవలసిన ఇంటిరిమ్ మెయింటినెన్స్ కింద జెడిఆర్ తాలూకు ఇస్తేహారు (షెడ్యూలు) దాఖలా ఆస్తిని పై కోర్టువారు వేలమును ది. **23-3-2023** నాడు ఉ॥ **10.30**ని॥ల నుండి జరుపబడును.

కావున సదరు ఆస్తిని వేలము పాటలో పాల్గొని కొనుగోలు చేయుటకు ఆసక్తిగలవారు ఎవరైనను శ్రీ కోర్టువారు జరుపబడు వేలంపాటలో పాల్గొనవలెను.

కృష్ణాజిల్లా (ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లా) విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు వారి యిలాకా, గాంధీనగర్, విజయవాడ సబ్ రిజిస్ట్రార్ దాఖలా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మల్లిఖార్జునపేట, బ్రాహ్మణ వీధి, వన్‌టౌన్‌లోని రెవిన్యూ వార్డు నెం.1, బ్లాక్ నెం. 12, ఎన్.టి.యస్.నెం. 1377, పాత మున్సిపల్ వార్డు నెం.3, అసెస్మెంట్ నెం. 2028, దాఖలా, డోర్ నెం. 10-11-15కి **హద్దులు : తూర్పు:** మున్సిపల్ వీధి, **దక్షిణం:** బంగారయ్య మఠం, **పడమర :** కొంతభాగం బంగారయ్య మఠం మరియు కొండ, **ఉత్తరం:** కొఠారి సీతామహాలక్ష్మి గారి ఆస్తి.

పై నాలుగు హద్దుల మధ్య మొత్తం **99.20** చ॥గ॥ (**లేక**) **82.99** చ.మీ.లలో నిర్మించబడిన పాత ఆర్.సి.సి. బిల్డింగ్, గ్రౌండ్ 1వ ఫ్లోర్ మరియు 2వ ఫ్లోర్‌లతో అమర్చబడిన Electrical fittings మున్సిపల్ సిటీ కుళాయి పంపు మరియు యావత్తు ఇజిమెంట్ హక్కులతో సహా...
(నోట్ : షెడ్యూలు ఆస్తిలో ఉన్న కట్టడములు జీర్ణావస్థలో కలవు)
డిహెచ్ఆర్స్ విలువ : రూ.**25,00,000/-**
కోర్టువారి విలువ : రూ. **25,00,000/-**
వేలము జరుగు తేది : **23-3-2023**

కె.వి. రత్నాకర్, అడ్వకేట్,
బెజవాడ బార్ అసోసియేషన్, విజయవాడ.
సెల్ : 9849135012, 9963835391

'విశాలాంధ్ర' కార్యాలయంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విశాలాంధ్ర ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థలో పని చేస్తున్న మహిళా సిబ్బంది బుధవారం ఘనంగా నిర్వహించారు. వై.శాంతి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా దినోత్సవం ప్రాముఖ్యత, సాధించిన విజయాలు, మహిళల హక్కుల గురించి వారు ప్రసంగించారు. విశాలాంధ్ర ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ కూన అజయ్‌బాబు మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇ.రొమిలా, టి.యోగిత, బి.ఎల్.చందన, పి.శాయిసాఖానుమ్, ఆర్.చంద్ర తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళాదినోత్సవ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏపి మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో బుధవారం దాసరి భవనం వద్ద మహిళా సమాఖ్య పతాకాన్ని నగర అధ్యక్షులు ఓర్సు భారతి ఆవిష్కరించారు . పాత బస్తీ లెనిన్ భవన్ వద్ద పతాకాన్ని నగర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ ఆవిష్కరించారు. 51డివిజన్ లో పతాకాన్ని మాజీ అధ్యక్షులు కొరగంజి దుర్గాంబ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పెన్మెత్స దుర్గాభవాని, నగర కమిటీ సభ్యులు లక్ష్మీదేవి, తమ్మిన దుర్గ, పి రాణి, లంక నాగమణి, డి. పుష్పావతి, దుర్గాసి రవణమ్మ, మూలి ఇందిరా, కె.శైలజ, ఆర్.అనసూర్య, ఝాన్సీ, బి.శాంత తదితరులు పాల్గొన్నారు.

కేడీసీసీ బ్యాంక్‌లో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ : స్థానిక బందర్ రోడ్డులో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం నందు నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్, పెడన నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలికులు తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు. బ్యాంక్ సిబ్బంది సేవలను గుర్తించి వారికి శుభాకాంక్షలు తెలియజేసి, శాలువా, మూమెంట్‌తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ సురేష్, బ్యాంకు డైరెక్టర్ పడమట సుజాత, బ్యాంకు జీఎం రంగబాబు, డీజీఎం కాగిత శ్రీనివాస్,ఏజీఎం వాస్తవి, చీఫ్ మేనేజర్ రాంబాబు బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సామాజిక పురోగతిలో మహిళలదే కీలకపాత్ర

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : కుటుంబ వ్యవస్థలో, సంస్కృతి, సాంప్రదాయాల మేళవింపులో, సామాజిక పురోగతిలో మహిళలది కీలకపాత్ర పోషిస్తున్నారని బీసీ జాతీయ మహిళా అధ్యక్షురాలు యలగల నూకాలమ్మ అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం పార్లమెంటరీ విభాగం-రాష్ట్ర మహిళల ఆధ్వర్యంలో బుధవారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మహిళ సంక్షేమం,అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. అలాగే మహిళలకు, విద్యార్థినిలకు భద్రత, రక్షణ, భరోసా కల్పించాలన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కొండా జయలక్ష్మి మాట్లాడుతూ నేడు మహిళలకు రిజర్వేషన్లు చాలా అవసరమని పాలకులకు చిత్తశుద్ధి ఉంటే మహిళ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.1996లో ప్రవేశపెట్టిన బిల్లు ఇప్పటివరకు ఆమోదం పొందలేకపోవడం శోచనీయమన్నారు.అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ నాయకులు మహిళల బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్, ఏ నరసింహారావు, కుక్కల. సత్యనారాయణ, కనిసెట్టి.లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా బీసీ జాతీయ యలగల నుకనమ్మను సన్మానం చేశారు.

12న సరిగమప ఛాంపియన్షిప్ ఎ.ఆర్. రెహమాన్ స్పెషల్ ఎపిసోడ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అద్భుతమైన సంగీత ప్రదర్శనలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న షో జీ తెలుగు స రి గ మ ప ఛాంపియన్షిప్. మైమరపించే పాటలతో, సరదా సంభాషణలతో సంగీతాభిమానులతోపాటు అన్నివర్గాల ప్రేక్షకులను మెప్పిస్తూ విజయవంతంగా సాగుతున్న కార్యక్రమం స రి గ మ ప ఛాంపియన్షిప్ ఈ వారం మరో ప్రత్యేక ఎపిసోడ్తో మీ ముందుకు రానుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎ.ఆర్. రెహమాన్ స్వరపరచిన పాటలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రముఖ వేణుగాన విద్వాంసుడు నవీన్ ఈ కార్యక్రమంలో తన వేణుగానంతో అందరినీ మంత్రముగ్ధులను చేయనున్నారు. స రి గ మ ప ఛాంపియన్షిప్ఎ.ఆర్.రెహమాన్ స్పెషల్ ఎపిసోడ్ ఈనెల 12న ఆదివారం, రాత్రి 9 గంటలకు మీ జీ తెలుగులో ప్రసారం కానుంది.

పశ్చిమ టీడీపీ కార్యాలయంలో మహిళ దినోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ పశ్చిమ నియోజకర్గ టీడీపీ కార్యాలయంలో బుధవారం విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు జరిగాయి. సందర్భంగా జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ సీబీఎన్ కనెక్ట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పశ్చిమ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు సుఖాసి సరితా ఆధ్వర్యంలో నియోజకవర్గ తెలుగు మహిళలు హాజరైయ్యారు. ఈ కార్యక్రమం లో పశ్చిమ మహిళా ఉపాధ్యక్షురాలు యండీ. విజయలక్ష్మి,కొప్పుల అరుణ ప్రధాన కార్యదర్శి నసీమ్మ, కార్యవర్గ సభ్యులు రాధికా,కొట్టేటి సరితా, ఇంట్ల భవాని , మౌనిక, , 34 డివిజన్ అధ్యక్షులు భాను, , లక్కు శాంతి, స్రవంతి, మాలిశ్వరి, వాణి, లక్ష్మి అపర్ణ, మధు, పెరమ్మ, పొల్లమ్మ, దినా, షకీలా, కపిలవాయి.అదిలక్ష్మి,ఈశ్వరామ్మా, అనతలక్ష్మి, శ్రీలక్మి తదితరులు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ మహిళలు పాల్గొన్నారు

లంబాడి పేటలో హోలి సంబరాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ లంబాడిపేటలో తాజనోత్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం హోలి సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా టీడీపీ మైనారిటీ నాయకులు ఎం.ఎస్ బేగ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన హెూలీ సంబరాన్ని జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నాయక్, మురళి నాయక్, తాజనోత్ లేలునాయక్,మాలోత్ మైసి నాయక్, బాణావత్ మనోహర్ నాయక్ దేవత్ మహేష్ నాయక్, దేవత్ కిషోర్ నాయక్, దేవత్ అశోక్ నాయక్ దొరణవ శ్రీనివాస్ నాయక్, దొరణవస్ నాగ నాయక్ తదితరులు పాల్గొన్నారు

విస్సన్నపేటలో మహిళాదినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలుచోట్ల వేడుకలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మండల తెలుగుమహిళ అధ్యక్షురాలు ఎస్.నాగలక్ష్మి కేక్ కత్తిరించి వేడుకలు జరిపారు. సిద్ధార్థ విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి దంపతులను విద్యాసంస్థలకు చెందిన ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

మహిళలతోనే అభివృద్ధి సాధ్యం

ఎఫ్ ట్రానిక్స్ లోమహిళా దినోత్సవ వేడుకలు ..టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నాగరాణి

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : మహిళలు తలచుకుంటే ఏరంగంలో అయినా రాణిస్తారని, మహిళల ద్వారానే ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని టెక్నికల్ ఎడ్యుకేషన్ కమీషనర్ నాగరాణి అన్నారు. నగరంలోని ఎఫ్ ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రయివేట్ లిమిటెడ్ నందు మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న నాగరాణి పలువురు మహిళా ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాలలో ఉత్తమ స్థాయలో మహిళలు ఉంటున్నారని, మహిళల వల్లనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. "అలాగే మన రాష్ట్రంలో కూడా అత్యున్నత స్థాయిలో మహిళలు అగ్రభాగాన ఉంటున్నారని తెలిపారు. పురుషులతో పాటు ధీటుగా మహిళలు ఇంకా రాణించాల్సిన అవసరం ఉందన్నారు. ఎఫ్ ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రయివేట్ లిమిటెడ్ సిఇవో దాసరి రామకృష్ణ మాట్లాడుతూ మహిళలకు తమ సంస్థలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు అందించినట్లు తెలిపారు. తమ సంస్థలో 48 శాతం మంది మహిళలు పనిచేస్తున్నారని వారిని అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా ప్రొడక్షన్. ఆర్ అండ్ డి. అన్నివిశ్లేషన్, ఫైనాన్స్, మార్కెటింగ్ విభాగాలలో మహిళలు పనిచేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి రాఘవయ్య పార్క్ వరకు నిర్వహించిన సైకిలింగ్, వాక్ కార్యక్రమాలను నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్లతో కలిసి పావురాలను ఎగరవేసి జెండా ఊపి ప్రారంభించినారు. ఈ సందర్భంలో మేయర్ మాట్లాడుతూ రాజకీయంగా, ఉద్యోగులుగా మహిళలు రాణించి ఉన్నతంగా ఎదుగుతూ, పురుషునితో ఏమాత్రం తక్కువ కాకుండా సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుండటం ఎంతో గర్వంగా ఉందన్నారు. కమిషనర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్థాపకురాలు, మహిళా ప్రాధాన్యత, మహిళల హక్కుల సాధన కొరకు కృషి చేసిన క్లారా జెట్కిన్‌ని గుర్తు చేసుకున్నారు. మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయటం, మహిళలను ప్రోత్సహిస్తూ 50 శాతం రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయటం, మహిళలకు అనేక ఉన్నతమైన పదవులు కల్పించటం, ఎల్‌కేజీ నుండి పీజీ వరకు ఆడపిల్లల చదువు నిమిత్తం అన్ని రకాల సహాయ సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. విద్య దీవెన, వసతి దీవెన, ఫీజ్ రియంబెర్స్మెంట్ వంటి పథకలను ప్రభుత్వం అందించడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బీఎస్. జానారెడ్డి, పీ.చైతన్యరెడ్డి, ఎం.రత్నకుమారి, శర్వాణీమూర్తి, అదనపు కమిషనర్‌లు ఎం.శ్యామల, కేవీ.సత్యవతి, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు సమానహక్కు : జెడ్జి శోభారాణి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : రాజ్యాంగబద్ధమైన చట్టాల ద్వారా మహిళలు సంపూ ర్ణ రక్షణ,న్యాయాన్ని పొందవచ్చు.అన్ని ఎం శోభారాణి, ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సీనియర్ సివిల్ జడ్జ్. అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం మహిళలందరికీ సమాన హక్కు ఇవ్వడం జరిగిందని, వారి పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ఐపిసి 354 ప్రకారం వారిని కఠినంగా శిక్షించవచ్చని జగ్గయ్యపేట సివిల్ కోర్టు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎం శోభారాణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెనుగంచిప్రోలు గ్రామపంచాయతీ కార్యాలయంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి అధ్యక్షతన బుధవారం ఏర్పాటుచేసిన సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన చట్టాల ద్వారా మహిళలు సంపూర్ణమైన న్యాయాన్ని రక్షణను పొందవచ్చునని అన్నారు. మహిళలకు 125 సి ఆర్ పి సి

ప్రకారం మనోభృతి పొందే హక్కు కూడా ఉందన్నారు. తమ తల్లిదండ్రుల ద్వారా ఆస్తులను పొందవచ్చు అని అన్నారు. మైనర్ బాలికలను వేధిస్తే ఫోక్సో చట్టం ద్వారా 10 సంవత్సరాలు జైలు శిక్ష విధించవచ్చు అని తెలిపారు. గృహహింస చట్టం కింద మహిళలను వేధించే వారికి కఠినంగా శిక్షించే అవకాశం ఉంది అని తెలిపారు. చట్టాలను మహిళలు ఉపయోగించుకునేందుకు చట్టాలపై అవగాహన అవసరమని అన్నారు. కానీ నేడు చట్టాలను తెలుసుకోవడంలో కొంత అలసత్వం వహిస్తున్నారని, కానీ వాటిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉంటే న్యాయం ఏ విధంగా పొందాలో అర్థం అవుతుందని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ వారు నిర్వహించినటువంటి వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆమె బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి మండల సమైక్య అధ్యక్షురాలు కాకాని పద్మ న్యాయమూర్తి ఎం శోభారాణిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర మాసు ధనంజయ,ఎం శోభ ఆరేపల్లి వెంకటేశ్వర్లు దాసరి నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి జి శ్యాం కుమార్, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

మహిళా హక్కులు, చట్టాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-మైలవరం : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మైలవరం మండలం న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో వారం రోజులపాటు వివిధ ప్రదేశాల్లో మహిళా హక్కులు చట్టాలు పై అవగాహన కలిగించాలని సుప్రీంకోర్టు వారి జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం మైలవరం మండల వెలుగు కార్యాలయంలో న్యాయ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు న్యాయవాది బుద్ధవరపు వెంకటరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మైలవరం మండలం న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ జడ్జి షేక్ షిరీన్ హాజరై ప్రసంగిస్తూ 1914 వ సంవత్సరం నుండి మార్చి 8వ తేదీన ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవం జరుగుతుందని ముఖ్యంగా మహిళలు చట్టాలు హక్కులు వారి యొక్క సాధకారిత గురించి తెలుసుకోవాలని సమాజంలో పురుషులతో పాటు మహిళలకు కూడా సమాన హక్కులు కలిగి ఉంటారని రాజకీయంగా ఆర్థికంగా ఆస్తిలో అన్ని విధాల హక్కు ఉంటుందని ముఖ్యంగా మహిళలు మనోవర్తి , గృహహింస , వరకట్న, వేధింపులు, దిశా, ఫోక్సో తదితర చట్టాలపై అవగాహన కలిగి చైతన్యవంతం అవ్వాలని కోరారు ఈ సమావేశంలో మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముల్లంగి రవికుమార్ ఉపాధ్యక్షులు రావు రమేష్ వెలుగు అధికారి ఎన్ శామ్యూల్ న్యాయవాది ఎం తనూజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంఎస్ వై డివిజన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- విజయవాడ (వన్ టౌన్) : విజయవాడ రైల్వే స్టేషన్ ఆవరణలోని ఆర్ఎంఎస్ వై డివిజన్‌లో ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఆర్ఎంఎస్ వై డివిజన్‌లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులను ఆర్ఎంఎస్ వై డివిజన్ సూపరింటెండెంట్ మాధవరావు, అసిస్టెంట్ సూపరింటెండెంట్‌లు అహ్మద్ ఆలీ, శ్రీనివాసరావు, హెచ్ఎస్ఎ కెవి రావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాధవరావు మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో అత్యుత్తమంగా రాణిస్తున్నారని చెప్పారు. అటు కుటుంబాన్ని, ఇటు ఉద్యోగ ధర్మాన్ని సమర్థంగా నిర్వర్తిస్తూ సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేకతను సంతరింప చేసుకుంటున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా సమాచారాన్ని అతి వేగంగా అందజేస్తున్న పోస్టల్‌శాఖలో మహిళలు అద్భుత పనితీరును ప్రదర్శిస్తున్నారని చెప్పారు. ఆర్ఎంఎస్ వై డివిజన్ రేయింబవళ్లు పని చేస్తూ ఉద్యోగ, ఉపాధి, అత్యవసర సేవలను సత్వరమే ప్రజలకు చేరవేస్తున్న మహిళలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల నుంచి రైళ్లలో వచ్చే తపాలా కవర్లను సార్టింగ్ చేసి, సకాలంలో గమ్యస్థానాలకు పంపిస్తుండటంలో మహిళలు ఉత్తమంగా రాణిస్తున్నారన్నారు. ఎల్ఎస్‌జి సూపర్‌వైజర్ ఎ సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు, సిబ్బందిని అధికారులు శాలువాలతో సత్కరించారు.

'హోళి' ప్రజల జీవితాలలో రంగుల హరివిల్లు నింపాలి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : హిందువులు సాంప్రదాయంగా పాల్గుణ పౌర్ణమి రోజున జరుపుకునే రంగుల ఉత్సవం హోళి పండుగ ప్రజల జీవితాల్లో అనందమయ రంగుల హరివిల్లులను నింపాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. స్థానిక కలెక్టర్ నివాసంలో కలెక్టర్, ప్రశాంతి, తల్లి పార్వతి, కుమారుడు జివితేష్, కుమార్తె సిరిచందన, బంధువులు, సిబ్బందితో కలిసి హోళి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడికి ప్రీతి పాత్రమైన హోళి పండుగను మధుర, బృందావనం, నందగావ్ బర్సానాలలో ఘనంగా జరుపుకుంటారన్నారు. హోళి ఉత్సవం రోజు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, సేహ్నితులు అందరూ రంగులు జల్లుకుంటూ ఆనందంగా జరుపుకుంటారన్నారు. టమాట, క్యారెట్ రసాల నీటిలో సేంద్రీయ రంగులను కలిపి సహజసిద్ధంగా హోళి వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. వసంత కాలంలో వాతావరణంలో కలిగే మార్పులు వల్ల విష జ్వరాలు సంభవిస్తాయని సహజసిద్ధమైన రంగు పొడులను జల్లుకోవడం వలన ఔషదంగా పనిచేస్తాయని పెద్దలు నమ్మకమన్నారు. గతంలో వ్యాధి నిరోధక శక్తికి ఉపయోగపడుతుందని సహజసిద్ధమైన రంగుల్లో నిమ్మ, పసుపు, కుంకుమ, బిల్వ పత్ర పొడులు, మోదుగ పుష్పలను ముందురోజు నీటిలో నానబెట్టి వాటిని హోళి ఉత్సవంలో జల్లుకునేవారని గుర్తు చేస్తూ ఇలాంటి సాంప్రదాయాన్ని నేటి తరం పాటించాలని సూచించారు.

మహిళలకు 50% రిజర్వేషన్ కల్పించిన సీఎం జగన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ భవానీపురంలో ఎన్టీఆర్ జిల్లా వైసీపీ కార్యాలయంలో బుధవారం ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. జిల్లా నలుమూలలు నుండి వచ్చిన మహిళ జెడ్పిటిసిలకు,విజయవాడ మేయర్ కు,డిప్యూటీ మేయర్లకు,మహిళ కార్పొరేటర్లకు,మున్సిపల్ మహిళ చెరపర్సనలకు,వైస్ చేపర్సన్లకు,మహిళ ఎంపిపిలకు,మహిళ జిల్లా అధ్యక్షురాలికి,జోనల్ ఇంచార్జులకు,ప్రపంచ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా సత్కరించారు. అనంతరం మహిళలు అంత కలిసి కేకు కట్ చేసారు ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ మహిళ సాధికారతతోనే ఏపీ అభివృద్ధి చెందుతుందనే లక్ష్యంతో జగనన్న పని చేస్తున్నారన్నారు. చట్ట సభలలో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన ఏకైక వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రంలో విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గా,వైకాపా మహిళ విభాగం జోనల్ ఇంచార్జ్ కొత్తపల్లి రజిని,ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు సంపత్ విజితా,జెడ్పిటిసిలు,మహిళ కార్పొరేటర్లు,మున్సిపల్ మహిళ చెరపర్సనలు,వైస్ చేపర్సన్లు,మహిళ ఎంపిపిలు తదితర మహిళా నాయకులూ పాల్గొన్నారు.

10న ముఖ్య నేతల భేటీ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గుడివాడ : ఈ నెల 10వ తేదిన విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఉమ్మడిజిల్లా మాదిగ నాయకులు ,ఉద్యోగులు, మహిళలు పార్టీలకు అతీతంగా మాదిగ కులంలో నాయకత్వం అధ్వర్యంలో జరిగే వర్గీకరణపై జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల సుధాకార్ పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలో 10వ తేదిన విజయవాడలోని ప్రెస్ క్లబ్‌లో ఉదయం 10 గంటలకు జరిగే ఎంఆర్‌పిఎస్ నాయకులు భేటీపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన విలేకర్లుతో మాట్లాడుతూ ఈ నెల 10వ తేదిన ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ సారధ్యంలో జరిగే వర్గీకరణ అంశంపై ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఉన్న ఎంఆర్‌పిఎస్ ముఖ్య నేతలు, ఉద్యోగుల సంఘాలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణపై తగు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్, కృష్ణజిల్లాల ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు కాటూరి శ్రీనివాసరావు, అత్తాటి సాల్మన్, కలపాల బాబురావు, తాళ్లూరి ప్రశాంత్, అద్దంకి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి దేవాలయ అభివృద్ధికి విరాళాలు

విశాలాంధ్ర-కూచిపూడి : నాట్యాచార్యుల ఇలవేలు పైన శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు పలు ప్రాంతాలలో కూచిపూడి నాట్య బావుటాలను ఎగురవేస్తున్న కళాకారుల ద్వారా సేకరించిన నిధులు?.3,58,997ల చెక్కును 'సేవ్ కూచిపూడి'డైరెక్టర్ భావన పెదప్రోలు ఆ దేవాలయ పాలకమండలి సభ్యులకు అందజేశారు. కూచిపూడి గ్రామంలో జరుగుతున్న నాట్య ఉత్సవాల సందర్భంగా విచ్చేసిన ఆమె కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు పొందిన కూచిపూడి నాట్యాచార్యిణి మంజు భార్గవి చేతుల మీదుగా ఈ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాట్యాచార్యుల ఇలవేలపైన శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి దేవాలయ అభివృద్ధికి తాముసైతం సమిధలుగా మారడం పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. ఈ నిధులు అందించడానికి సహకరించిన నాట్యాచార్యులు, సహకార వాయిద్యకారులు, కళాకారులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా దేవాలయ అభివృద్ధికి సహకరించాలనుకున్న వధాన్యులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, నాట్యాచార్యులు పలువురు పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-తిరువూరు: మహిళలు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ ఆర్థిక స్వావలంబన సాధనకు సాంకేతిక నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలని ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ నీలపు రామలక్ష్మి అన్నారు. స్థానిక వాహిని ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. ఉద్యోగాల్లో మహిళా రిజర్వేషన్ అమలుతో సగానికి పైగా ప్రభుత్వ రంగ సంస్థల్లో మహిళా ఉద్యోగులే సేవలందిస్తున్నారని, నైపుణ్యం కలిగి ఉంటే ఏ రంగంలోనైనా ముందుంటారని అన్నారు. మహిళా సంరక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలను గురించి వివరించారు. కళాశాల కమిటీ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రంగ నాగేంద్రబాబు, ఏవో కిషోర్, గైనకాలజిస్ట్ తాళ్లూరి రామ కోటేశ్వరరావు పాల్గొన్నారు.